# కర్ణాటక కష్టాలు మనకు వద్దు



మంథని : మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తూ ప్రచారం చేస్తున్న పుట్ట శైలజ

- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి
- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 21: కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి ఓటేస్తే కర్ణాటక ప్రజలు పడుతున్న కష్టాలు మనకు తప్పవని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమం అందుతుందని పేర్కొన్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా పట్టణంలోని పదో వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల పుస్తకం, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. ఇక్కడి ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజల కష్టాలు, సమస్యలు పట్టించుకోలేదన్నారు. 2014లో పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దన్నారు. గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యే ఉంటూ నిస్వార్థంగా చేసిన గొప్ప వ్యక్తి పుట్ట మధూకర్ అన్నారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, పుట్ట పద్మ, శ్రీపతి బానయ్య, వీకే రవి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, ఎస్‌కే యాకుబ్, బాబా పాల్గొన్నారు.

**ఐదేండ్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సాయం చేసిండా?**

రామగిరి, నవంబర్ 21 : ప్రజల అవసరాలు, అభివృద్ధి పట్టించుకోకుండా ఐదేండ్లకోసారి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే టూరిస్టు నాయకులకు బుద్ధి చెప్పాలని టీబీజీకేఎస్ , బీఆర్ఎస్ నాయకులు గౌతం శంకరయ్య, కాపురబోయిన భాస్కర్, పెర్కారి నాగేశ్వర్‌రావు అనారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతూ రామగిరి మండలం ఆర్జీ –3 ఓసీపీ–1 లోని పేస్ –2లో టీబీజీకేఎస్ ,బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. పుట్ట మధూకర్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాలుగేండ్లలో మంథని అభివృద్ధితో పాటు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో మన ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఐదేండ్లలో ఒక్కరికైనా సాయం చేసిండా అని ప్రశ్నించారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా గెలిస్తే ఎన్నో కుటుంబాలకు భరోసా ఉంటుందన్నారు.



కమాన్‌పూర్ : పెంచికల్ పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాళ్లు

**పెంచికల్ పేట్‌లో ప్రచారం**

కమాన్‌పూర్, నవంబర్ 21; మండలంలోని పెంచికల్ పేటలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళలు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేష్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత, ఎంపీటీసీ గొడిసెల ఉమ, నాయకులు కుంభం పద్మ, ఎద్దు రాజయ్య, కుంభం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముత్తారం : ఖమ్మంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పుట్ట మధుకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

ముత్తారం, నవంబర్ 21 : మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప కోరారు. మండలంలోని ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ బండారు సుధాకర్, మాజీ సర్పంచ్‌లు జక్కుల సదయ్య, తీర్థాల లక్ష్మయ్య, ఏఎంసీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లం దినేశ్, యూత్ గ్రామ అధ్యక్షుడు నడిబొట్టు సది, నాయకులు అల్లం శంకర్, ప్రశాంత్, మంథని సమ్మయ్య, నర్సయ్య, కుమార్, రాజయ్య, నక్క రాజయ్య, విశ్వరాం పాల్గొన్నారు.



రామగిరి : ఆర్జీ - 3 ఓసీపీ -1లో ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నేతలు

# కర్ణాటక డబ్బులతో ప్రజాప్రతినిధులు కొనుగోలు

మంథని, నవంబర్ 21: కర్ణాటకలో లంచాల రూపంలో వసూలు చేసిన డబ్బులతో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్కడి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్ ఆరోపించారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేక పోవడంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే డబ్బు కట్టలతో రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్‌లో ఉండి ఎంపీపీలుగా, సర్పంచ్‌లుగా, ఏఎంసీ చైర్మన్‌లుగా గెలిచిన వారిని కొనుగోలు చేసినంత మాత్రాన పుట్ట మధుకు వచ్చే నష్టం ఏమీలేదన్నారు. డబ్బులకు ఆశ పడి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధూకర్ 30 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. పుట్ట బీఆర్ఎస్‌లో రాజకీయంగా గుర్తింపు తెచ్చుకొని పార్టీని వీడిన ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ప్రజలే తగిన గుణ పాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంథని లక్ష్మణ్, మిట్ట సత్యనారాయణ, బందెల శ్రీనివాస్, గువ్వల రాజశేఖర్, పడాల శంకర్, కట్టెకోల సదానందం, కొంతం శ్రీనివాస్, దువాసి రవీందర్, లట్ట హరీశ్, గొర్రె రమేశ్ పాల్గొన్నారు.

# మంథని గడ్డపై బీసీ బిడ్డను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న బహుజన సేన, తెలంగాణ బీసీ సంఘం నాయకులు

కాటారం, నవంబర్ 21: మంథని గడ్డపై 45 ఏళ్లుగా బీసీలకు అన్యాయం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను గెలిపించుకుందామని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాస్కి యాదవ్, తెలంగాణ బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శంకర్ పిలుపునిచ్చారు. కాటారంలో మంగళవారం వారు మాట్లాడారు. 45 యేళ్లుగా బీసీ సామాజిక వర్గాల ఓట్లతో గెలుపొందిన వ్యక్తి ఒక్క ఏనాడైనా బీసీ మహనీయుల విగ్రహాలను ఎక్కడైనా పెట్టాడా అని ప్రశ్నించారు. బీసీ బిడ్డ పుట్ట మధులో తాము ఒక గొప్ప వ్యక్తిని చూశామని చెప్పారు. ఇన్నేళ్ల చరిత్రలో మంథని నియోజక వర్గంలో మహనీయుల చరిత్ర తెలుసుకునేందుకు వారి విగ్రహాలను ఏర్పాటు చేసింది పుట్ట మధు మాత్రమేనని కొనియాడారు. రాజ్యాధికారమే లక్ష్యంగా అంతా ఐక్యమై బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. సమావేశంలో జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌ఛార్జి విజయగిరి సమ్మయ్య, కాటారం డివిజన్ జేఏసీ కన్వీనర్ నిడిగొండ మైనర్‌బాబు, బీసీ సంఘం జిల్లా సెక్రటరీ ఇందారపు మల్లయ్య, కాటారం డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూర స్వామి యాదవ్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దబ్బెట రాజేశ్, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట జనార్దన్ తోట వెంకటేశ్వర్లు, వంగల జనార్ధన్, దేవేందర్ పాల్గొనారు.



రామగిరి : ముస్త్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న పుట్ట రాజన్న, నాయకులు

# కాంగ్రెస్ కు ఓటేస్తే కర్ణాటక గతే..

రామగిరి, నవంబర్ 21 : పొరపాటున కాంగ్రెకు ఓటు వేస్తే కర్ణాటకకు పట్టిన గతే మనకు పడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుట్ట రాజన్న అన్నారు. ముస్త్యాల గ్రామంలో మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రజలకు నిత్యం అందుబాటు ఉండే పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యే గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన 12 పథకాల మేనిఫెస్టోను గ్రామంలో గడపగడపకూ చేరవేస్తూ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాసినేని సత్యనారాయణరావు,సుంకరి మహేష్,కోసిక నరసయ్య,సుందిళ్ల రాజు,బాసినేనిమహేందర్ రావు,అవునూరి సమ్మయ్య,వినోద,మాధవి, రౌతు రమేష్, ప్రశాంతు, రాజేశం, పిట్టల రవి, వెంకటి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

రామగిరి, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ రవిప్రసాద్ కోరారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్లలో మంగళవారం ఎన్నికల నియమావళిపై యువత, రాజకీయ నాయకులకు అవగాహన కల్పించారు. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా తోడ్పడాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలను పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.